[illegible].11.1995 శుక్రవారం 12 పేజీలు సంపుటి:67 సంచిక:43 విడిప్రతి రూ 2.00 Phone: 27354 Regd. No. HNL 18

# జమీన్ రైతు

స్థాపకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు

జీవప్రదాత: నెల్లూరు శ్రీరామమూర్తి

ఓం నమః శివాయ

శ్రీ నాగమల్లేశ్వర స్వామి ఆలయము

అలగానిపాడు గ్రామము, విడవలూరు మండలము

శ్రీ నాగమల్లేశ్వర దేవస్థానము పూర్తిగా శిథిలావస్థలో ఉన్నది. ఏ పుణ్యాత్ములైన ఈ అవకాశాన్ని వినియోగించు కొని (జీర్ణోద్ధరణ చేసి) సూర్యచంద్రాదులు ఉన్నంత వరకు ఉండే శాశ్వతమైన సంపదను పొంద గలరని ప్రార్థించు చున్నాము.

అలగానిపాడు భజన బృందము

## ఏ చీలిక ఓట్లలో ఎవరి ప్రాణం దాగున్నదో?

# అన్ని పార్టీల్లో అయోమయం!

ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొని వున్న రాజకీయ వాతావరణం వచ్చే లోక్‌సభ ఎన్నికల దాకా కొనసాగే పక్షంలో పెద్ద మొత్తంలో ఓట్లు చీలిపోయి కాంగ్రెస్ పార్టీ లాభ పడటం ఖాయ మనిపిస్తోంది. అయితే కాంగ్రెస్ పార్టీ కనీసం ఎన్నికల నాటికైనా అంతర్గత కలహాల్ని తగ్గించుకొని సమైక్యంగా పని చేయాల్సి వుంటుంది. వచ్చే లోక్ సభ ఎన్నికల్లో ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, తెలుగు దేశం, ఉభయ కమ్యూనిస్టులు, భారతీయ జనతా పార్టీలతో పాటు తెలుగు దేశం చీలిక పక్షమైన బాబు దేశం కూడా రంగంలో వుంటుంది. ప్రస్తుత రాజకీయ ముఖ చిత్రం ప్రకారం కాంగ్రెస్ పార్టీ మొత్తం 42 లోక్ సభ స్థానాలకు అభ్యర్థుల్ని నిలబెడు తుంది. ఎన్టీఆర్ తెలుగు దేశం గనక నేషనల్ ఫ్రంట్ కూటమిలో చేరే పక్షంలో జనతా దళ్‌కు ఒకటి, రెండు స్థానాలు కేటాయించి మిగతా స్థానాల్లో ఎన్టీఆర్ తన అభ్యర్థుల్ని నిలబెడతారు. కాగా చంద్రబాబు నాయుడు ఇప్పటికే తాను వామ పక్షీయుడ్నన్న ముద్ర వేయించుకొని ఉభయ కమ్యూనిస్టులతో చెట్ట పట్టాలు పట్టుకొని తిరుగు తున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో కూడా బాబు కమ్యూనిస్టులకు చెరో నాలుగు స్థానాలు కేటాయించి మిగతా స్థానాల్లో బాబు మార్క్ దేశీయుల్ని పోటీకి దింపుతారు. కాగా భారతీయ జనతా పార్టీకి మొత్తం 42 స్థానాల్లో పోటీ చేసే శక్తి లేదు. ఒంటరిగా అన్ని స్థానాలకు పోటీ చేసి భంగ పడే కంటే ఎన్టీఆర్‌తో పొత్తు పెట్టుకొని రంగంలో దిగాలని బిజెపి భావిస్తోంది. అయితే ఎన్టీఆర్ ఇంత వరకు తన వైఖరిని స్పష్టం చేయలేదు. ఉభయ కమ్యూనిస్టులు బాబుతో కలిసి పని చేయటానికి మొగ్గు చూపిన దృష్ట్యా ఎన్టీఆర్ ఏ నిర్ణయం తీసుకుంటారో అర్థం కావడం లేదు. మతతత్వ పార్టీగా ముద్ర పడిన బిజెపితో పొత్తు పెట్టుకుంటే ముస్లిం ఓటర్లు పూర్తిగా బాబు పక్షం వెళ్లారన్న భయం ఎన్టీఆర్‌లో వుంది. జాతీయ స్థాయిలో ఇమేజ్ కోసం నేషనల్ ఫ్రంట్‌తో పొత్తు తప్పదను కుంటే బిజెపితో చేరే ఆలోచనను దరికి రానీయ కూడదు. కానీ బిజెపి రాష్ట్ర నాయకత్వం ఎన్టీఆర్ వంటి ప్రజాకర్షణ గల నాయకుడి తోడ్పాటు అవసరమని భావిస్తోంది. ఉభయ కమ్యూనిస్టులు ఎలాగూ బాబుతో చేరి పోవటంతో ఇంక ఎన్టీఆర్‌తో సంబంధాలు పెంచు కోవటంలో తప్పు లేదన్న ధోరణి బిజెపి నాయకుల్లో వ్యక్తమవుతోంది. ఒంటరి వాడైన ఎన్టీఆర్ దిక్కు లేక తమతో చేతులు కలపక పోతాడా, అని బిజెపి ఎదురు తెన్నులు చూస్తోంది. అయితే ఎన్టీఆర్ శిబిరంలో మాత్రం ఇందుకు సానుకూలత కనిపించడం లేదు. ఎలాగూ త్రిముఖ పోటీ తప్పదు. బిజెపి కూడా రంగంలో ఉంటే చతుర్ముఖ పోటీ వుంటుంది దీనితో ఓట్లు గణనీయంగా చీలిపోయి తమకే లాభం కలుగు తుందని ఎన్టీఆర్ శిబిరం గట్టి నమ్మకంతో వుంది. అయితే ఇన్నాళ్లూ తెలుగు దేశం, ఉభయ కమ్యూనిస్టుల ఓట్లు చీలలేదు. ఇప్పుడు ఎన్టీఆర్ పేరు కుంపటి ప్రభావం ఎలాగూ వుంటుంది. కాబట్టి ఓట్ల చీలిక తమకే అనుకూలంగా వుంటుందని కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. నిజానికి ఎన్టీఆర్ తర్వాత కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఓట్ల బ్యాంక్ వుంది. ఇప్పుడు కమ్యూనిస్టుల ఓట్లు కాకుండా చంద్రబాబు కొత్తగా తన కంటూ ఓట్లను సంపాదించు కోవాల్సి వుంది. ఎన్టీఆర్ అల్లుడిగా చక్రం తిప్పిన చంద్రబాబు ఇప్పుడు వెన్నుపోటు అల్లుడిగా ఒంటరిగా ఎన్నికల బరిలో వున్నాడు. జనం ఇంకా ఎన్టీఆర్‌తో వున్నారన్న ప్రచారం బలంగా వుంది. చంద్రబాబు కూడా ఎన్టీఆర్ బలాన్ని తక్కువగా అంచనా వేయడం లేదు. అందుకే ఎన్నికల ముందు ప్రజల ముంగిట పాలన పేరుతో ప్రజల్లో చొచ్చుక పోయి తనకంటూ ప్రత్యేకంగా ఓట్ల బ్యాంక్‌ను ఏర్పాటు చేసుకోవాలని శతవిధాలా ప్రయత్నిస్తున్నాడు. దీని ప్రభావం ఎలా వుంటుం దన్నది ఇప్పుడే అంచనా వేయటం కష్టం. లోక్‌సభ ఎన్నికల్లో ప్రాంతీయ దృష్టి కంటే జాతీయ ప్రయోజనాలు ప్రధాన పాత్ర వహిస్తాయి. ఎన్టీఆర్‌కు ఓట్లు వేయటం వల్ల చంద్రబాబు ప్రభ తగ్గటం మినహా పెద్దగా వచ్చే మార్పు లేదు. అయితే దేశంలో సుస్థిర ప్రభుత్వ ఏర్పాటుకు ఎవరికి అవకాశం ఇవ్వాలన్న అంశం అతి ముఖ్యమైంది. కాబట్టే ప్రజలు అతుకుల బొంత కంటే కాంగ్రెస్ పట్లనే మొగ్గు చూపుతా రన్నది చారిత్రక నిజం. కేంద్రంలో పి.వి. నరసింహ రావు ఎంత నాన్పుడు ధోరణి అవలంబించి నప్పటికీ దేశంలో సుస్థిర పాలన అందించటంతో పాటు రూపాయి విలువను చిక్కి పోకుండా కాపాడ గలుగు తున్నాడని జనం నమ్ము తున్నారు. కాశ్మీర్ వివాదంలో పాకిస్తాన్‌తో మోటుకొని పి.వి. చండ శాసనుడిగా ఇటీవలే జగ ద్విఖ్యాతి పొందారు.

కొరవ 12 పేజీలో

> కాంగ్రెస్, ఎన్టీఆర్, బాబు, బిజెపి, కమ్యూనిస్టు పార్టీలన్నీ రానున్న లోక్‌సభ ఎన్నికల్లో అవతలి వారు చీల్చే ఓట్ల పైనే ఆశలు పెట్టుకొని ఆరాట పడుతున్నాయి!

### దువ్వూరు రామిరెడ్డి శతజయంతి



నవంబరు 9 తేది కవికోకిల దువ్వూరు రామిరెడ్డి శత జయంతి

(ప్రత్యేక వ్యాసం 4 పేజీలో)


## పట్టపురాణి ప్రాముఖ్యం చెలికత్తెలకు సాధ్యమా?



మేము ప్రవేశ పెడుతున్న "సిల్వర్ పెర్చ్" ఆంధ్రప్రదేశం చేపల పెంపక పరిశ్రమలో మహారాణిగా వెలుగొందబోతున్నదన్నది నికరమైన నిజం. రకరకాల తెగుళ్లు, రోగాలు ; నిలకడ లేని ధరల వంటి పలు రకాల సమస్యలతో సంక్షుభితమై వున్న చేపలు, రొయ్యల రైతులకు దేముడిచ్చిన వరం వంటి చేప ఇది. మార్కెట్‌లోకి ప్రవేశిస్తున్న పలు ప్రత్యామ్నాయ రకాలకు తలమానికం వంటిది కూడా! ఎన్ని అలంకారాలు చేస్తే మాత్రం పట్టపు రాణి ప్రాముఖ్యం చెలికత్తెలకు సాధ్యమా చెప్పండి? అంతే ఇది కూడా!

☆ ఉప్పునీళ్లు, మంచి నీళ్లలో కూడా ఒకే తీరులో శీఘ్రమైన పెరుగుదల!

☆ వైరస్, బాక్టీరియా వంటి రోగాలు దరి చేరలేవు:.మందులతో పనిలేదు!

☆ పంట పూర్తి కాలం నీళ్ళు మార్పనవసరం లేదు!

☆ కేవలం నాలుగున్నర నెలల్లోనే హార్వెస్ట్!

☆ పెంచిన ప్రతి చేపా కొనుగోలు గ్యారంటీ!

**సీడ్ బుకింగ్ ప్రారంభమైంది, త్వరపడండి**

**అమెరికన్ బయో ప్రాజెక్ట్స్ అండ్ టెక్నాలజీస్ లిమిటెడ్**

రిజిష్టర్డ్ ఆఫీస : 16/964, సామశేఖరపురం, నెల్లూరు - 524 001. ఫోన : 24803 ఫ్యాక్స్ : 25682

1-10-214, అశోక్ నగర్, హైదరాబాద్ - 500 020. ఫోన : 635381

Rap Ads. Nr. Ph. 2712

# రూపాంగి రిగింగ్ దగాకు జనం మళ్లీ బోల్తాపడ్డారు!

సెబి తన నిబంధనలు ఎంత కఠిన తరంగా రూపొందిస్తున్నప్పటికీ, షేర్ల లావా దేవీలలో మోసాలు, కుంభ కోణాలకు పాల్పడే వారిని ఎంత నిర్దాక్షిణ్యంగా శిక్షిస్తున్నప్పటికీ జరిగే మతలబులు జరిగి పోతూనే వున్నాయి. ఇటువంటి దగా కోరుల ఘరానా మోసానికి తాజా వుదాహరణ రూపాంగి ఇంపెక్స్ పేరు.

మెంథాల్ ఆయిల్ తయారు చేసే కంపెనీ ఇది. మెంథాల్ ఆయిల్‌కు చైనా దేశం పెట్టింది పేరు. కాని, ఈ

## డాక్టర్ ఎ.దుర్గాప్రసాద్

ఏడాది ఆ దేశంలో వచ్చిన వరదల వల్ల మెంథాల్ చెట్ల పొదలు పూర్తిగా ధ్వంస మైనాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో కొరత ఏర్పడింది. ఫలితంగా మెంథాల్ ధర ఒకేసారి 13 నుంచి 23 డాలర్లకు పెరిగింది. మన దేశంలోనూ ఆయిల్ ఖరీదు రు. 400 ల నుంచి 750 రూపాయలకు పెరిగి పోయింది. ఈ ధరల పెరుగుదల రూపాంగి ఇంపెక్స్ వ్యాపారాన్ని సైతం పెంచింది. మొన్న మార్చి నాటికి వారు 9 కోట్ల టర్నోవర్ మీద రెండు కోట్ల రూపాయల లాభం ఆర్జించారు.

ఈ పరిణామాన్ని ఆధారంగా చేసుకొని ఈ కంపెనీ షేర్ల పై జూదం ప్రారంభించారు. జూలైలో రు. 84లుగా వున్న షేర్ ధరను అక్టోబరు నాటికి రు 650 లకు పెంచు కొంటూ వెళ్లారు. అహమ్మదాబాద్‌కు చెందిన ఒక బ్రోకరు ప్రధానంగా ఈ రిగ్గింగ్‌కు పాల్పడినట్లు ఆరోపణ వుంది. ప్రమోటర్ల సహకారంతో ఆతడు కొన్ని కోట్ల రూపాయలు సంపాదించాడు. జూలై నుంచి షేర్ రిగ్గింగ్ బహిరంగంగా జరుగు తుంటే సెబి చూస్తూ వుండి పోయింది. ఆపడానికి ఎప్పుడూ ప్రయత్నించ లేదు. జరగ వలసిన మోసం అంతా జరిగి పోయిన తర్వాత ఇప్పుడు అన్ని స్టాక్ ఎక్ఛేంజిలలో షేర్ పై ట్రేడింగ్‌ను నిషేధించారు. ఈ చర్య కనీసం ఒక నెల ముందు తీసుకొని వుండినా ఎంతో మంది నష్ట పోకుండా రక్షింప బడేవారు. అహమ్మదాబాద్ బ్రోకరు బాగు పడినంత వరకు వేచి వుండి, ఆ తర్వాత నిషేధం విధించారన్న ఆరోపణ విన వస్తున్నది.

### అధిక వడ్డీకి రైల్వేల అప్పు

దేశంలో ప్రభుత్వ రంగ కంపెనీలకు కూడా అప్పు పుట్టడం కష్టమైన పరిస్థితులు నెల కొంటున్నాయి. భారతీయ రైల్వే శాఖ తను అమలు చేస్తున్న ప్రాజెక్టులకు నిధులు సమకూర్చు కోవడం కోసం ప్రైవేటు లీజింగ్ కంపెనీల సహకారం అభ్యర్థిస్తున్నది. సాధారణంగా బడ్జెట్ దాటిన అవసరాల కోసం రైల్వేలు పబ్లిక్ సెక్టార్ బాండ్ల ద్వారా నిధులు సేకరించడం

కొరవ 12 పేజీలో




# బ్యాటరీల్లో నిప్పోకు సెకండ్ ప్లేస్!

శ్రీ పి. ఓబుల రెడ్డి గారి నిప్పో ఫ్యాక్టరీ నుంచి కొత్త రకం బ్యాటరీలు విడుద లైనాయి. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన ఈ బ్యాటరీల పేరు - "యుఎం. 3 ప్రీమియం గోల్డ్"; ఇవి కెమెరాలు, వాక్‌మాన్ వంటి ఎలక్ట్రానిక్ పరికరాలలో వాడడానికి పనికి వ[illegible]ు. "యు.ఎం. -1 మెగా సూపర్" అనే మరొక రకం బ్యాటరీ టేప్ రికార్డర్లు, ఆట వస్తువులకు వుపకరిస్తుంది. ఈ బ్యాటరీల విశిష్టత - సాధారణ బ్యాటరీల కంటే 20 శాతం అధిక శక్తిని ఇవ్వడం. ఎక్కువ కాలం మన్నుతాయి. హై పవర్ ఎనర్జీ ఇస్తాయి.

నిప్పో కంపెనీ ఈ రోజు భారత దేశంలో డ్రైసెల్స్ బ్యాటరీల అమ్మకాలలో రెండవ స్థానం సంపా దించింది. ప్రథమ స్థానంలో ఎవరెడీ కంపెనీ వుంది. ఈ ఏడాది 140 కోట్ల రూపాయల విలువైన నిప్పో బ్యాటరీలు అమ్ముడు పోయాయి.

కేవలం 4 కోట్ల రూపాయల పెట్టుబడితో పాతికేళ్ల క్రితం

ప్రారంభమైన పరిశ్రమ నిప్పో. ఓబుల రెడ్డి గారి వ్యక్తిత్వం వలె ఆ పరిశ్రమ కూడా నిలకడగా, నింపాదిగా [illegible]డాది కేడాదికి అభివృద్ధి చెందుతూ [illegible]ంది. దక్షిణ భారత దేశంలో ముఖ్యమైన పారిశ్రామిక వేత్తగా ఓబుల రెడ్డి గారికి ఒక స్థాయిని, గౌరవాన్ని సంతరించి పెట్టింది.

### ప్రభుత్వ షేర్లు కొనే వారు లేరు

ఓఎన్‌జిసి వంటి ప్రభుత్వ రంగ సంస్థల షేర్లను విక్రయించడం ద్వారా 7 వేల కోట్ల రూపాయలు సంపాదించడానికి కేంద్ర ప్రభుత్వం చేసిన ప్రయత్నం విఫల మైంది. ఈ షేర్ల పట్ల ఎవ్వరూ ఉత్సాహం చూపలేదు. కేవలం 168 కోట్లకు మాత్రమే అమ్మ గలిగారు. ఓఎన్‌జిసి, కంబైనర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, ఎంఎన్‌టిసి కంపెనీల షేర్లు తొలిగా అమ్మకానికి పెట్టరు.



## సంస్మరణ



1974 సంవత్సరం
నవంబరు 11 తేది మమ్ముల
నందరినీ దుఃఖసాగరమున ముంచి
దివంగతులైన
టి.వి. రమణారెడ్డి గారికి
శ్రద్ధాంజలి ఘటిస్తూ
కుటుంబ సభ్యులు



# కొన్ని కొత్త షేర్లు

### ఎవిఐ ఎక్స్‌పోర్ట్స్

బస్మతి బియ్యం ఎగుమతి చేయడం వీరి ప్రధాన వ్యాపారం. 12 కోట్ల రూపాయల విలువైన పబ్లిక్ ఇష్యూ విడుదల చేస్తున్నారు. నవంబరు 13 తేది వరకు ఇష్యూ తెరచి వుంటుంది. ఈక్విటీలో ప్రమోటర్ల వాటా 40 శాతం; అయితే ఇప్పటి వరకు కంపెనీ ఏ దేశంతోను ఎగుమతి ఒప్పందం చేసుకోలేదు. బ్యాంకులు లేదా ఫైనాన్స్ కంపెనీ లెవ్వరూ ఇందులో పెట్టుబడి పెట్టడం లేదు. దరఖాస్తు చేయడం దం[illegible]

### రోస్‌ల్యాబ్స్ ఫైనాన్స్

రు. 10 ల ముఖ విలువకే ఇష్యూ విడుద లౌతున్నది. 13 తేది ఆఖరు తేది. పబ్లిక్ ఇష్యూ మొత్తం 5 కోట్లు. ప్రమోటర్ల వాటా 51 శాతం.

మంచి ఖాతాదారులను సంపాదించడంపై ఈ కంపెనీ లాభాలు ఆధార పడి వుంటాయి. అవసరమైన డిపాజిట్లు తక్కువ వడ్డీకి సేకరించ గల్గితే వ్యాపారం నిలకడగా సాగుతుంది.

మార్వాడి వ్యాపార కుటుంబీకులు ప్రారం భించిన కంపెనీ ఇది. ప్రమోటర్ల వాటా అధికంగా వుంది కాబట్టి రు 10లకు ఏ పరిస్థి తులలోనూ నష్టం రాదు. లిస్టింగ్ అయిన వెంటనే ఏదో ఒకటి చేసి రేటు పెంచుతారు. షేర్లు కొనవచ్చు.



# సంతాపం

మాకు ఆప్తుడు, రాష్ట్ర మార్కెటింగ్ శాఖామాత్యులు, శ్రీ టి.రమేష్ రెడ్డి గారి తండ్రి

## తాళ్ళపాక వెంకటసుబ్బారెడ్డి గారి

ఆకస్మిక మరణం మాకు తీరని లోటు. వారి ఆత్మకు చిరశాంతిని కలుగ జేయమని భగవంతుని ప్రార్థిస్తూ, వారి కుటుంబానికి మా సానుభూతి తెలియ జేస్తున్నాము.

టి. రాధయ్య

JOC డీలర్
ఆర్.కె.టి. సర్వీస్ స్టేషన్ - నెల్లూరు

## ...అయోమయం (మొదటి పేజీ తరువాయి)


ఉత్తర ప్రదేశ్‌లో ములాయం ...గ్‌తో వామపక్ష ఫ్రంట్ ఏర్పాటు ...కోని మన రాష్ట్రంలో చంద్రబాబును ...ర్కొని జాతీయ స్థాయిలో బలీయమైన ...గా అవతరించాలన్న ప్రయత్నం ...రుగ్గా జరుగు తోంది. వామ పక్ష ఫ్రంట్ ...క 200 స్థానాలు సంపాదించ ...గితే జాతీయ స్థాయిలో భావ ...రూప్యత కలిగిన పార్టీల సహకారంతో ...ఫ్ట్ ఫ్రంట్ ప్రభుత్వాన్ని ఏర్పాటు ...యాలన్న ఆలోచన కూడా వుంది. ...తి జ్యోతి బసును సారథిగా నిలుపు ...న్నారు. కానీ ఆచరణలో ఇటువంటి ఆలోచన ఏ మాత్రం నిలబడు తుందో చెప్పటం చాలా కష్టం. జనం కాంగ్రెస్‌ను కాదంటే బిజెపి పట్ల మొగ్గు చూపుతారు. రాష్ట్రంలో తెలుగు దేశం చీలికతో దేశమంతా నేషనల్ ఫ్రంట్ ఉనికి పూర్తిగా దెబ్బ తిన్నది. ఇప్పుడు కొత్తగా తృతీయ ప్రత్యామ్నాయం ముసుగులో వామ పక్షీయులు తెర మీదకు రావటం ఓట్ల చీలికకు దారి తీస్తుందే తప్ప లెఫ్ట్ ఫ్రంట్‌కు పెద్దగా ఒరిగేదేమీ లేదని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. సాధారణంగా యాంటి ఎస్టాబ్లిష్‌మెంట్ నిర్ణయాత్మక పాత్ర వహిస్తున్న దృష్ట్యా వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ బతికి బట్ట కట్టడం చాలా తేలికని పిస్తోంది. కాంగ్రెస్ అదృష్టం కొద్దీ చాలా తక్కువ రాష్ట్రాల్లో అది అధికారంలో వుంది. బిజెపి పాలిత రాష్ట్రాల్లో ప్రభుత్వ వ్యతిరేక గాలులు వీస్తున్నాయి. దీని ప్రభావం లోక్‌సభ ఎన్నికల పై తప్పకుండా వుంటుంది. ఇటీవల గుజరాత్‌లో బిజెపిలో జరిగిన రాజకీయ నాటకంతో ఆ పార్టీలో సిద్ధాంతాలకు తిలోద కాలిచ్చా రన్నది స్పష్టమైంది. అలాగే ఉత్తర ప్రదేశ్‌లో మాయావతిని అడ్డం పెట్టుకొని (అ) రాజకీయం చేయాలన్న బిజెపి దురాలోచన ప్రజల ఈసడింపులకు గురైంది. కాబట్టి బిజెపి జాతీయ స్థాయిలో ఏ మేరకు ఓట్లు రాబట్టుకో గలదో అర్థమై పోతున్నది. ఇక మన రాష్ట్రంలో బిజెపి ఒకటి, రెండు స్థానాల్లో మినహా మిగతా చోట్ల నామ మాత్రమే నన్నది స్పష్టం.

రాష్ట్రంలో కాంగ్రెస్ నాయకులు తమ విభేదాలను తాత్కాలికంగా నైనా పక్కన బెట్టి పార్టీ శ్రేయస్సు దృష్ట్యా సమైక్యంగా పని చేస్తే ఓట్ల చీలికను, కాంగ్రెస్‌కు విజయ సోపానంగా మలుచు కోవటం చాలా తేలిక. కాకపోతే ఈ విషయాన్ని కాంగ్రెసులు గుర్తెరిగి ప్రవర్తిస్తారా? లేదా? అన్నదే అనుమానం.


ప్రపంచంలో ప్రఖ్యాతి గాంచిన
రాజస్థాన్ మక్రానా మార్బల్స్




సూర్యలోక్స్ మార్బుల్స్
13/88-1, మండపాల వీధి - నెల్లూరు ఫోన్ : 31711, 31303, 31218


## రూపా...

2 పేజీ తరువాయి

అనవాయితీ. అయితే ఇటువంటి బాండ్లలో పెట్టుబడి పెట్టే వారు లేకుండా పోయారు. రైల్వేలకు ఇప్పుడు దాదాపు 2200 కోట్ల నిధుల అవసరం వుంది. తాత్కాలిక అవసరాల కోసం వారు 24 శాతం వడ్డీతో స్వల్ప కాలిక రుణాలు సేకరించారు. దీర్ఘ కాలిక అవసరాలకు 1400 కోట్లు లీజ్ ఫైనాన్స్ పద్ధతిన అప్పు తీసు కోవడానికి ప్రయత్ని స్తున్నారు. రిలయన్స్, ఎస్సార్ గ్రూప్, ఐడిబిఐ సంస్థలు ఈ అప్పు ఇవ్వడానికి ముందుకు వచ్చాయి. వడ్డీ 20 శాతం.

రైల్వేలు ఇటీవల "ఓన్ ఎ వ్యాగన్" పథకం క్రింద రైల్వే వ్యాగన్లను కంపెనీలకు లీజు క్రింద ఇవ్వడానికి ఒక పథకం ప్రకటిస్తే ఎవ్వరూ అందుకు సిద్ధపడలేదు. ఆ పథకం ఫెయిల్ అయ్యింది.

### జిజి ఆటోమోటివ్ గేర్స్

ఇండస్ట్రియల్ గేర్ బాక్స్, గేర్ పంప్స్ వంటివి ఉత్పత్తి చేయడం వీరి వ్యాపకం. ఎల్ అండ్ టి, రైల్వేలు, బిహెచ్ఇఎల్ వంటి ప్రసిద్ధ కంపెనీలు దీనికి ఖాతాదారులు. మొత్తం పెట్టుబడి 12 కోట్లు. ప్రమోటర్లు 52 శాతం ఈక్విటీ కల్గి వున్నారు. 1990 నుంచి వ్యాపారం చేస్తున్న పాత కంపెనీ. గత సంవత్సరం 10 శాతం డివిడెండ్ కూడా ప్రకటించారు.

ఇన్ని అనుకూలతలు వున్నప్పటికీ రు. 20 ల ప్రీమియంతో షేర్లు విడుదల చేస్తుండడంతో దీనికి ప్రాధాన్యత లేకుండా పోయింది. అంత ప్రీమియం పెట్టి షేర్ కొనడం దండగ. లిస్ట్ అయిన తర్వాత అంత కంటే తక్కువ ధరకు మార్కెట్‌లో లభించినా ఆశ్చర్యం లేదు. అప్లయ్ చేయడం దండగ.


**జమీన్‌రైతు**
సంవత్సర చందా రూ. 100/-
అర్థ సంవత్సరం చందా రూ. 50/-
విడిప్రతి రూ. 2/-



మా బావగారైన స్వర్గీయ కామిశెట్టి ఆదిశేషయ్య చెట్టి...
పేర నిర్మించబడి 9.11.95 తేదిన వైభవముగా జరిగి...

# K.A.C. PLAZA

**AIR CONDITIONED**

R.R. STREET - నర్తకి సెంటర్ - నెల్లూరు.



ప్రారంభోత్సవమునకు మా ఆహ్వానాన్ని మన్నించి
ప్రారంభోత్సవమును గావించిన రవాణాశాఖా మాత్యులు
శ్రీ నందమూరి హరికృష్ణ గారికి
విద్యాశాఖ మంత్రి శ్రీ బల్లి దుర్గాప్రసాద్ గారికి
నెల్లూరు మున్సిపల్ ఛేర్మన్ శ్రీ ఆనం వివేకానందరెడ్డి గారికి
జిలా తెలుగు యువత అధ్యక్షులు శ్రీ వై.వి. రామిరెడ్డి గారికి

మరియు

KAC ప్లాజా రమణీయంగా రూపుదిద్దేందుకు
కృషి చేసిన రూపశిల్పి S.R. బిల్డర్స్
జి. సుధాకర్ గారికి, సహకరించిన సిబ్బందికి
శుభాకాంక్షలు స్వయంగా మరియు పత్రికల
ద్వారా తెలిపిన మిత్రులందరికి



మిత్రులు, శ్రేయోభిలాషులకు

## హృదయ పూర్వక కృతజ్ఞతాభివందనములు

గాదంశెట్టి గోపాల్, B.Com., B.L., అడ్వకేట్
KAC ప్లాజా, R.R. స్ట్రీట్, నెల్లూరు

B R.Ads. PH: 24451


Edited, Printed and Published by N. Dolendra Prasad at Zaminryot Press. OFFSET Printing at Nayagara Paper Products (India) Ltd.